Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com సోమవారం 24 మార్చి 2025 సంపుటి :2 సంచిక: 180 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-






## 5.32 లక్షల మందికి లీగల్ స్టేటస్ రద్దు

తాత్కాలిక వలసదారులపై

ట్రంప్ సర్కారు కొరడా

**వాషింగ్టన్, మార్చి 22: తెలంగాణ వీణ**

అమెరికాలో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం.. తాజాగా తాత్కాలిక వలసదారులపై కొరడా ఝుళిపించింది. అమెరికా వ్యాప్తంగా 5 లక్షల మందికిపైగా వలసదారులకు తాత్కాలిక నివాస హోదాను రద్దు చేస్తున్నట్టు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ (అమెరికా ఆంతరంగిక భద్రతా శాఖ) ప్రకటించింది. క్యూబా, హైతీ, నికరాగ్వ, వెనెజులా దేశాల నుంచి వలస వచ్చిన లక్షల మందికి చట్టపరమైన రక్షణను రద్దు చేస్తున్నట్టు వెల్లడించింది



2 లో

## ఎస్ఎల్‌బీసీలో 31వ రోజుకు చేరుకున్న రెస్క్యూ ఆపరేషన్..

**అచ్చంపేట :తెలంగాణ వీణ**

దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. రెస్క్యూ ఆపరేషన్ ఆదివారం 31వ రోజుకు చేరుకున్నది. టన్నెల్ ఆఫీస్ వద్ద జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉన్నతాధికారులతో టన్నెల్ లోపల చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.కలెక్టర్ మాట్లాడుతూ డీ-1, డీ-2 ప్రదేశాల్లో మట్టి తవ్వకాలు, డి-వాటరింగ్‌ను బయటకు పంపే ప్రక్రియ వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రమాద ప్రదేశాన్ని మినహాయించి మిగిలిన ప్రాంతాల్లో సహాయక చర్యలు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని వివరించారు. సంఘటన జరిగిన నాటి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లో 24 గంటల పాటు శ్రమిస్తున్నాయని వెల్లడించారు.

# రుణమాఫీ మోసం..

## డీలిమిటేషన్ కుట్రలపై జగదీశ్‌రెడ్డి ఫైర్..

**మార్చి 22: తెలంగాణ వీణ**




కాంగ్రెస్ రుణమాఫీ మోసం, బీజేపీ డీలిమిటేషన్ కుట్రలపై సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ఆదివారం మీడియాతో మాట్లాడారు. రుణమాఫీ విషయంలో అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. అసెంబ్లీ అనే సోయి లేకుండా అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి చేతులెత్తేసిందన్నారు. చేయని రుణమాఫీ చేసినట్లుగా గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. అమలు సాధ్యం కాదని తెలిసి అబద్ధపు హామీలిచ్చిన కాంగ్రెస్.. ఎన్నికల ముందు బ్యాంకులకు వెళ్లండని రైతులతో రుణాలెత్తించి.. నట్టేట ముంచారని మండిపడ్డారు. బ్యాంకుల లెక్క ప్రకారం రూ.49,500 కోట్లు.. కాంగ్రెస్ చెప్పేది రూ.20వేలు కోట్లని.. కానీ చివరకు మాఫీ చేసింది రూ.12,500 కోట్లు మాత్రమేనన్నారు. బ్యాంకులు చెప్పిన దానికి కేబినెట్, బడ్జెట్, అసెంబ్లీకి వచ్చే సరికి 30శాతం కూడా మాఫీ కాలేదన్నారు.చెప్పిన హామీలు ఒక్కొక్కటిగా ఎత్తేస్తున్నారని.. రుణమాఫీ పోయిందని.. బొనస్ లేదని.. సాగునీళ్లు కూడా లేవన్నారు. అన్నింటికీ మొండి చేతులే చూపిస్తున్నారని విమర్శించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదని కాంగ్రెస్ భావిస్తున్నట్లుగా ఉందని.. అందుకే సంక్షేమం మరచి జేబులు నింపుకుంటున్నారన్నారు. అసెంబ్లీలో మంత్రులు అబద్ధాలు చెప్పిన సందర్భం చరిత్రలోనే ఎప్పుడూ జరుగలేదని.. అసెంబ్లీలో అబద్ధాలాడిన రికార్డు కూడా కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకుందని ఎద్దేవా చేశారు. ప్రజలకిచ్చిన హామీల బాధ్యత పూర్తిగా మరిచారని.. అసమర్థ ప్రభుత్వాన్ని ఎలా భరించాలని ప్రజలు ఆవేదన పడుతున్నారన్నారు. బడే భాయ్ దగ్గర మాట తీసికుని ఛోటే బాయ్ మ్యాచ్ ఫిక్సింగ్.. కిషన్ రెడ్డి అర్థం లేకుండా మాట్లాడుతున్నారన్నారు. డీలిమిటేషన్ విషయంలో దక్షిణాదితో పాటు ఉత్తరాదిలో కూడా వ్యతిరేకత వస్తుందని.. కేంద్రం ఇచ్చిన మాటకు కట్టుబడితే చివరకే మోసమే ఎదురవుతుందన్నారు. బీజేపీ కుట్రలు ఎట్టి పరిస్థితుల్లో సాగనివ్వమన్నారు. ఫెడరల్ స్ఫూర్తి కొనసాగాలంటే రాష్ట్రాల ఐక్యత ముఖ్యమని.. తెలంగాణ హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు.



## నితీశ్ కుమార్ మానసికంగా అన్ ఫిట్

ప్రశాంత్ కిశోర్ విమర్శలు - నితీశ్ కుమార్ మానసిక స్థితిపై ప్రశాంత్ కిశోర్ సందేహాలు

రాష్ట్ర వ్యవహారాలపై అవగాహన లేదని విమర్శలు

పాలనపై నియంత్రణ కోల్పోయారని వెల్లడి

**మార్చి 22: తెలంగాణ వీణ**

బీహార్ సీఎం నితీశ్ కుమార్ ఇటీవల ఓ కార్యక్రమంలో జాతీయ గీతాలాపన జరుగుతుండగా, పక్కనున్న వ్యక్తితో పరాచికాలు ఆడడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. జాతీయ గీతాన్ని నితీశ్ కుమార్ అవమానించారంటూ రాజకీయ విమర్శకులు ధ్వజమెత్తారు. ఈ క్రమంలో, మాజీ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్ కూడా విమర్శనాస్త్రాలు సంధించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మానసిక పరిస్థితిపై సందేహాలు వ్యక్తం చేశారు.

మిగతా 2లో.

# బండి సంజయ్‌కి అదొక్కటే తెలుసు.. ఇంకేం తెల్వదు



మిగతా 2 లో

**మార్చి 22: తెలంగాణ వీణ**

కేంద్రంలో 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసిందేం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అయోధ్య తలంబ్రాల పేరుతోటి రేషన్ బియ్యం పంచి మొన్న ఎలక్షన్‌లల్ల ఒక్కసారి గెలిచిండ్రని ఎద్దేవా చేశారు. కరీంనగర్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొన్న సెంటిమెంటు పూసి మాయ జేసిండ్రు తప్పితే.. తెలంగాణల వాళ్ల ఆటలు ఎన్నడూ సాగలే అన్నారు.'బండి సంజయ్‌ని తెలంగాణకు ఏం జేసిండ్రని అడిగితే ఏం జెప్తడు. ఏం జెప్పడు. ఎందుకంటే ఆయనకు ఏ తెల్వదు. ఆయనకు ఒక్కటే తెలుసు. ఏందది మసీదు కూలగొడ్దాం. అండ్ల శవం దొరికితే మీది, శివం దొరికితే మాది అంటడు. అదొక్కటే తెలుసాయనకు. లేదంటే అన్న ఇయ్యాలేం వారమే, రేపేం వారేమే, ఎల్లుండే వారమే అని అడుగుతడు. అంతే తప్ప వాళ్లు ఓ బడి తెచ్చింది లేదు, ఓ గుడి కట్టింది లేదు' అని కేటీఆర్ విమర్శించారు.

## కేసీఆర్ ఫ్యామిలీ దొంగ నోట్ల దందా



బండి సంజయ్ సంచలన ఆరోపణలు

బీదర్ లో బీఆర్ఎస్ అగ్రనేతకు ప్రింటింగ్ ప్రెస్ ఉందన్న బండి సంజయ్

ఆ ప్రెస్ లోనే దొంగ నోట్లు ముద్రించారని వెల్లడి

ఆ నోట్లను ఉద్యమంలో, ఎన్నికల్లో పంచారని ఆరోపణలు

**మార్చి 22: తెలంగాణ వీణ**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై సంచలన ఆరోపణలు చేశారు. కర్ణాటకలోని బీదర్ లో బీఆర్ఎస్ అగ్రనేతకు ప్రింటింగ్ ప్రెస్ ఉందని అన్నారు. ఆ ప్రింటింగ్ ప్రెస్ లో దొంగ నోట్లు ముద్రించి, ఆ నోట్లను ఉద్యమంలో, ఎన్నికల్లో పంచారని వివరించారు. దొంగ నోట్ల దందాతోనే కేసీఆర్ కుటుంబ సభ్యులు కోటీశ్వరులయ్యారని బండి సంజయ్ పేర్కొన్నారు. కానీ తెలంగాణ మాత్రం అప్పులపాలైందన్నారు. మార్పు కోరుకున్న ప్రజలు గత ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేశారని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## తులం బంగారం అని మోసం



**మార్చి 22: తెలంగాణ వీణ**

తొలి సంవత్సరంలోనే ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందన్న హరీశ్‌తమ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామకపత్రాలు ఇచ్చారని మండిపాటుప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శతమ ప్రభుత్వంలో తొలి సంవత్సరంలోనే ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని... ఇప్పటి వరకు చేసిందేమీ లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. గతంలో తమ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామకపత్రాలు ఇచ్చి... తామే ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకున్నారని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో ఈరోజు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ, రైతు భరోసా, తులం బంగారం అంటూ ప్రజలను మభ్యపెట్టారని... అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేశారని విమర్శించారు. చిన్న ఉద్యోగాలు చేస్తున్నవారిని చులకనగా చూడొద్దని... టాటా, బిర్లా వంటి పెద్ద బిలియనీర్లు చిన్నచిన్న ఉద్యోగాలతోనే వారి జీవితాలను ప్రారంభించారని చెప్పారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని అందరూ గొప్ప స్థితికి ఎదగాలని సూచించారు. సిద్దిపేటలోని కేసీఆర్ నగర్ కు చెందిన సల్మా నేహా అనే మహిళ నాలుగు ఉద్యోగాలు సాధించిందని ప్రశంసించారు.

# ప్రతి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టాలి

**ఇబ్రహీంపట్నం, 23 మర్చి తెలంగాణ వీణ**

రంగారెడ్డి జిల్లా, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ ఇచ్చిన పిలుపుమేరకు జై బాపు జై భీమ్, జై సంవిధాన్ పేరుతో ప్రతి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టాలని కోరుతూ ఆదివారం ఉదయం రంగారెడ్డి జిల్లా ఆరాంఘర్ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొని పలు సూచనలు చేసిన టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఏం ఎల్ సి ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, సాధనగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు టీ యూ ఎఫ్ ఐ డి సి రాష్ట్ర చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, తో పాటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గము నుండి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, యాచారం మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు , టీపీసీసీ రాష్ట్ర నాయకులూ కోత్త కుర్మ శివ కుమార్ , మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర చారి , మజీ వైస్ చైర్మన్ ధనరాజ్ గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల రాజశేఖర్ రావు ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ , మహిళా నాయకురాలు అమృత సాగర్ , జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొలమోని రామకృష్ణ యాదవ్, తదితర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులూ , రంగారెడ్డి జిల్లా మండల, మున్సిపాలిటీ ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొనడం జరిగిం

# స్వేచ్ఛను హరింస్తే చర్యలు తప్పవు

- ధ్రువపత్రాలు సరిగ్గా లేని ఒక కారు,మూడు ఆటోలు,68 మోటర్ సైకిల్ లను సీజ్ ...
- వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్ రావు

**నాగర్ కర్నూల్ మార్చ్ 23, తెలంగాణ వీణ**

సమాజం లో ఎదుటి వ్యక్తుల స్వేచ్ఛను హరించేలే ప్రవర్తించే వారి పై చట్టరీత్య చర్యలు తప్పవని వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్ రావు హెచ్చరించారు.వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాలమేరకు డీఎస్పీ వెంకటేశ్వర్ రావు నేతృత్వం లో పోలీసు శాఖ అధికారులు,సిబ్బంది ఆదివారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని రామ్ నాగర్ ప్రాంతంలో కమ్యూనిటీ కాంట్రాక్టు పోలిసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ధ్రువపత్రాలు సరిగ్గా లేని ఒక కారు,మూడు ఆటోలు,68 మోటర్ సైకిల్ లను సీజ్ చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ తమ ప్రవర్తన ద్వారా ఎదుటివారి స్వేచ్ఛను హరించేలా ఇబ్బందులు పెట్టే వారిపై పోలీస్ శాఖ చట్టరీత్యాచర్యలుతీసుకుంటుందన్నారు. సమాజంలో నేరాలను అదుపు చేసేందుకు నిరోధించేందుకు ప్రజలతో పోలీసులు మమేకం అయ్యేందుకుకమ్యూనిటీ కాంట్రాక్ట్ పోలీసింగ్ కార్యక్రమంలో దోహదపడుతుందన్నారు.గుర్తు తెలియని వ్యక్తులు సమాచారాన్ని పోలీస్ శాఖకు అందించి సహకరించాలని కోరారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ తల్లిదండ్రులు మైనర్లు వాహనాలు ఇవ్వరాదని,వాహనాలకు పెద్ద శబ్దం కలిగించే సైలెన్సర్లను,హరన్ లను ఉపయోగించరాదన్నారు. వాహనాలను ఉపయోగించిన వాహనాలను పోలీస్ శాఖ సీజ్ చేస్తుందన్నారు.చట్టాన్ని ఉల్లంఘిస్తూ మాదకద్రవ్యాల సరఫరా,రవాణా, వినియోగం,అక్రమ బియ్యం రవాణా, చేసే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.సైబర్ నేరలకు గురైన భాదితులు 1930 లేదా డయాల్ 100 కు ఫోన్ ద్వారా లేదా పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ కార్యక్రమంలో లో ఇద్దరు సీఐ లు, 12 మంది ఎస్సై లు 88 మంది పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి,కొత్త కోట సిఐలు కృష్ణ,రాంబాబు,ఎస్సై లు, ఏఎస్సైలు,హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు,మహిళ కానిస్టేబుళ్లు, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# బండి సంజయ్‌కి అదొక్కటే తెలుసు.. ఇంకేం తెల్వదు

'ఒక ఓటు ద్వారా తప్పుడు పాలకులను ఎన్నుకున్నందుకు ఐదేళ్ల శిక్ష పడింది. ఇగనైనా మనం మేలుకోవాలి. మంచి పాలకులను ఎన్నుకోవాలె. బీఆర్‌ఎస్‌ను ఓడగొట్టడానికి కాంగ్రెస్ పార్టీ అసూయ, ద్వేషం, ఆశ అనే మూడు ప్రయోగాలు చేసింది. స్థానిక నాయకత్వం మీద అసూయ నింపింండ్రు. కేసీఆర్ మీద ద్వేషం పెంచింండ్రు. ఓటర్లకు తులం బంగారం, రూ.15 వేల రైతుబంధు, పెన్షన్‌ల రెట్టింపు అని ఆశ పెట్టిండ్రు. వాళ్ల ప్రయోగాలు ప్రజలపై పనిచేయడంలో ప్రజల తప్పు లేదు. మన తప్పే ఉంది. కేసీఆర్ ప్రజలకు చెప్పమన్నది మనం సరిగ్గా చెప్పుకోలేకపోయినం.' అని అన్నారు.'కేసీఆర్ హయాంలో దినదినాభివృద్ధి చెందిన తెలంగాణ ఇవాళ కాంగ్రెస్ పాలనలో ఆగమైతున్నది. తెలంగాణను కాపాడుకోవాలంటే మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలె. ఏప్రిల్ 27 తర్వాత కొత్తగా మెంబర్‌షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించుకుందాం. కమిటీలను నిర్మించుకుందాం. కమిటీల్లో ప్రజల మధ్య ఉండే నాయకులకు చోటు కల్పిద్దాం. ప్రజలకు కాంగ్రెస్, బీజేపీ ఎట్ల అన్యాయం చేసినయో వివరించేలా మన నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలె. అందుకోసం అన్ని జిల్లా కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలు పెట్టుకుందాం. ఒకవేళ రేవంత్‌రెడ్డికి బుద్ధొచ్చి స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తం. ఈ సారి కరీంనగర్‌లోని 13 స్థానాల్లో గులాబీ జెండా ఎగిరేలా పనిచేద్దాం. పార్టీకి టికెట్ ఇచ్చిన అభ్యర్థి వెంటే క్యాడర్ నడువాలి. వ్యక్తిగత కక్షలకుపోతే అవతలి అభ్యర్థికి లబ్ధి జరుగుతది. 2028లో కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేద్దామని శపథం చేద్దాం.' అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

మొదటిపేజీ తరువాయి

# 5.32 లక్షల మందికి లీగల్ స్టేటస్ రద్దు

2022 అక్టోబర్ తర్వాత ఆ 4 దేశాల నుంచి అమెరికాకు వలసవచ్చిన దాదాపు 5.32 లక్షల మందికి ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని, దీంతో వారిని నెల రోజుల్లో అమెరికా నుంచి బహిష్కరిస్తామని స్పష్టం చేసింది. వీరంతా అమెరికాలో నివసించేందుకు పొందిన లీగల్ స్టేటస్‌ను ఏప్రిల్ 24న లేదా ఫెడరల్ రిజిస్టర్‌లో నోటీసులు ప్రచురించిన 30 రోజుల తర్వాత కోల్పోతారని తెలిపారు. తాత్కాలికంగా అమెరికాకు వచ్చి రెండేండ్లపాటు నివసించేందుకు వీలుగా అధ్యక్షుడు మానవతా దృక్పథంతో ఈ లీగల్ స్టేటస్‌ను కల్పిస్తారు.

## ఒక్క రోజులో 1,000 'గోల్డ్ కార్డు'ల విక్రయం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన 'గోల్డ్ కార్డు'కు విపరీతంగా డిమాండ్ ఉన్నట్టు తెలుస్తోంది. కేవలం ఒక్క రోజులోనే 1,000 గోల్డ్ కార్డులను విక్రయించినట్టు అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హొవర్డ్ లుట్నిక్ శనివారం ప్రకటించారు. తద్వారా 5 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.43,000 కోట్లు) సమీకరించినట్టు వెల్లడించారు. ఓ పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడుతూ.. గోల్డ్ కార్డును కొనేందుకు లక్షల మంది సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. 10 లక్షల మంది కొనుగోలు చేసినా 5 లక్షల కోట్ల డాలర్లు (దాదాపు రూ.4,30,00,175 కోట్లు) సేకరించవచ్చని ట్రంప్ భావిస్తున్నారని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# ఎస్ఎల్‌బీసీలో 31వ రోజుకు చేరుకున్న రెస్క్యూ ఆపరేషన్..

**సహాయక చర్యల్లో పురోగతి**

టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) కత్తిరించిన భాగాలను తొలగిస్తూ, వాటర్ జెట్ ద్వారా బురదను తొలగిస్తున్నారు. ఎస్కవేటర్ల ద్వారా మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తున్నారు. ప్రమాద ప్రదేశం వరకు విద్యుత్, వెంటిలేషన్ పునరుద్ధరణ పూర్తయిందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. సహాయక బృందాలకు అవసరమైన వసతులు, ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారులు డాక్టర్ హరీష్, ఎస్‌డీఆర్‌ఎఫ్, దక్షిణ మధ్య రైల్వే, అన్వి రోబోటిక్స్, జేపీ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిజేపి ఆధ్వర్యంలో ఘనంగా షహీద్ దివస్ వేడుకలు

**కరీంనగర్లో భగత్ సింగ్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్కాకొమురయ్య, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు...**

**స్వాతంత్రం కోసం ప్రాణాలను తృణ ప్రాయంగా విడిచిన అమరవీరులు**

**భగత్ సింగ్, సుఖ్ దేవ్,రాజ్ గురు..**

**కరీంనగర్ తెలంగాణ వీణ**

భారతీయ జనతా పార్టీ కరీంనగర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున పట్టణంలోని భగత్ నగర్ భగత్ సింగ్ విగ్రహం వద్ద షహీద్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమురయ్య, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, తాజా మాజీ మేయర్ సునీల్ రావు లు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం , భరతమాతను రక్షించడానికి తమ ప్రాణాల్ని సైతం తృణ ప్రాయంగా విడిచి పెట్టడానికి సిద్ధపడిన ఆ అమరవీరులే భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురులనీ , వీరిని 1931 మార్చి 23వ తేదీన లాహోర్ సెంట్రల్ జైల్లో ఉరి తీశారనీ, . ఈ విప్లవ వీరుల బలిదానానికి చిహ్నంగా మార్చి 23వ తేదీని 'షహీద్ దివస్'గా, అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా దేశమంతా జరుపుకొంటున్నామని తెలిపారు. నాడు బ్రిటిష్ వారి ఆకృత్యాలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురులు వీరోచిత పోరాటాలు చేశారన్నారు. తమను ఉరి తీయవద్దని, ఉరితీస్తే ఈ పుణ్యభూమిని వదలి మా పాదాలు గాలిలో ఉంటాయని, అదే కాల్చి చంపితే భరతమాత ఒడిలో చనిపోతామని కోరుకున్న నిజమైన దేశభక్తులన్నారు. కలిసి ప్రాణ స్నేహితులుగా బ్రతికామని, కలిసి మరణిస్తున్నామని ఉరితాడును ముద్దాడుతూ 'ఇంక్విలాబ్ జిందాబాద్!' అంటూ భరతమాత చెంతకు చేరిన గొప్ప ఫ్రీడమ్ ఫైటర్స్ భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు అని కొనియాడారు. ఆ విప్లవవీరుల త్యాగ ఫలితమే మనం నేడు





అను భవిస్తున్న ఈ స్వేచ్ఛ స్వాతంత్రం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాంపల్లి శ్రీనివాస్ , మాడ వెంకటరెడ్డి , బల్బీర్ సింగ్ , బండ రమణారెడ్డి, చొప్పర్ జయశ్రీ , బండారు గాయత్రి, వరల జ్యోతి,నరేందర్ ,పొన్నం మొండయ్య ,తణుకు సాయి, రాజు , గాజుల వేణుగోపాల్, రామకృష్ణారెడ్డి ,బొడ్ల శ్రవణ్, వంగ సంపత్, పిట్టల సుమంత్ ,వంశీ అనుదీప్, ధోలీ ఉపేందర్ ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రైతులకు వ్యవసాయ యంత్రీకరణ పనిముట్ల

**ఈ నెల 25వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలి .**

**వ్యవసాయ అధికారి గుండురు అనిల్**

**నాగర్ కర్నూల్ మార్చ్ 23, తెలంగాణ వీణ**



వ్యవసాయ యంత్రీకరణ 2024-25 మన లింగాల మండలానికి కెటాయించినా పనిముట్ల వివరాలు,1) బ్యాటరీ/పాదం/మానవీయంగా పనిచేసే స్ప్రేయర్ కేటగిరి : జనరల్-3,ఎస్సి-1, ఎస్ టి-1. మొత్తం-05 2)పవర్ నాప్సాక్ స్ప్రేయర్ / పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్ కేటగిరి : జనరల్-3 ఎస్ సి -1, ఎస్ టి -1. మొత్తం-053) రోటవేటర్ :కేటగిరి : జనరల్-02 మొత్తం -02 4) డిస్క్ హారో / కల్టివేటర్ / ఎం బీ నాగలి / కేజ్ వీల్స్ రోటో పడిస్క్ హారో / కల్టివేటర్ / ఎం బి .నాగలి / కేజ్ వీల్స్ రోటో పడ్లర్ కేటగిరి: జనరల్-02,ఎస్ టీ -1.మొత్తం-03 మొత్తం మండలానికి కెటాయించినా యంత్రీకరణ వివరాలు కేటగిరి: జనరల్-10ఎస్సి-2, ఎస్టి-3. మొత్త O-15గమనిక : ఈ సంవత్సరం కేవలం మహిళా రైతులకు మాత్రమే ఇవ్వబడును.ఈ రాయితీని పొందేందుకు మహిళల పేరు మీద భూమి నమోదై ఉండాలి. భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సీ ( ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు మాత్రమే) దరఖాస్తులు ఈ నెల 25వ తేదీ లోపల చేసుకోవాలి అని వ్యవసాయ అధికారి గుండురు అనిల్ తెలియజేశారు. ఆసక్తి గల మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

మొదటిపేజీ తరువాయి

# నితీశ్ కుమార్ మానసికంగా అన్ ఫిట్

నితీశ్ కుమార్ మానసికంగా అన్ ఫిట్ గా కనిపిస్తున్నారని, అటు శారీరకంగానూ అలసిపోయి పాలనా నియంత్రణ కోల్పోయారని వివరించారు. "నితీశ్ కుమార్ ఆరోగ్యం గురించి మొదట మాట్లాడింది ఆయన మిత్రపక్ష నేత సుశీల్ కుమార్ మోదీ. అప్పటి నుంచి చాలా మంది బీహార్ మంత్రులు ఆయన ఆరోగ్యం గురించి మాట్లాడారు. నేను జనవరి వరకు దీనిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కానీ బీపీఎస్సీ నిరసనల సమయంలో నితీశ్ కుమార్ మానసిక స్థితి క్షీణించిందని, రాష్ట్రంలో ఏం జరుగుతుందో ఆయనకు తెలియదని నేను గ్రహించాను" అని ప్రశాంత్ కిశోర్ వివరించారు. జాతీయ గీతం ఆలపిస్తుండగా నితీశ్ కుమార్ తన ప్రధాన కార్యదర్శితో మాట్లాడుతున్న వీడియో వైరల్ కావడంతో ఈ విమర్శలు ఊపందుకున్నాయి. జాతీయ గీతాన్ని అవమానించారంటూ ప్రతిపక్ష నేతలు నితీశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నితీశ్ కుమార్ తన మంత్రి మండలిలోని మంత్రుల పేర్లను చెప్పలేరని, ఆయన మానసికంగా దృఢంగా లేరని ప్రశాంత్ కిశోర్ అన్నారు. "నితీశ్ కుమార్ రాజీనామా చేయాలి. ప్రధాని, హోంమంత్రికి నితీశ్ కుమార్ మానసికంగా సరిగా లేరన్న విషయం తెలియకపోవచ్చు. నితీశ్ పరిస్థితిని వారికి తెలియజెప్పాల్సిన బాధ్యత బీజేపీ వహించాలి" అని ఆయన అన్నారు. నితీశ్ కుమార్ నాయకత్వంపై ప్రశాంత్ కిశోర్ గత కొన్ని వారాలుగా గళం విప్పుతున్నారు. రాబోయే ఎన్నికల్లో జేడీ(యూ)ని ఓడించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. నితీశ్ కుమార్‌ను అడ్డుపెట్టుకుని బీజేపీ అధికారాన్ని అనుభవిస్తోందని, ప్రభుత్వ పదవీకాలం ముగిసేలోపు ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసేందుకే మంత్రివర్గ విస్తరణ జరిగిందని ఆయన ఆరోపించారు. అటు, నితీశ్ కుమార్ ప్రవర్తనను ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ ఖండించారు. "జాతీయ గీతాన్ని అవమానించడాన్ని భారతదేశం సహించదు" అని అన్నారు. నితీశ్ కుమార్ నాయకత్వం క్షీణిస్తోందని చెప్పడానికి ఇంతకంటే ఎక్కువ రుజువులు అవసరం లేదని ఆయన ప్రశ్నించారు. కాగా, నితీశ్ కుమార్ ఆరోగ్యంగానే ఉన్నారని ఆయన కుమారుడు నిశాంత్, జేడీ(యూ) నేతలు కొట్టిపారేశారు. నితీశ్ కుమార్ నూటికి నూరు శాతం ఆరోగ్యంగా ఉన్నారని, మరోసారి ముఖ్యమంత్రిగా పనిచేయగలరని నిశాంత్ పేర్కొన్నారు.

# శ్రీ వంశీక ను సన్మానించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూర్ మార్చ్ 22 తెలంగాణ వీణ**

తొర్రూర్ పట్టణానికి చెందిన సతీష్ భవానీల కుమార్తె శ్రీ వంశీక ఇటీవల అహ్మదాబాద్ లో జరిగిన ఇంటర్నేషనల్ చెస్ ఛాంపియన్షిప్ లో సిల్వర్ మెడల్ సాధించి తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలిచినది. శ్రీ వంశిక సాధించిన విజయాన్ని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి హైదరాబాదులోని బంజారాహిల్స్ నివాసంలో చిన్నారి కనబరిచిన ప్రతిభను మెచ్చుకొని ఆమె భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని శ్రీ వంశీకకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలోని చిన్నారులు ప్రపంచ స్థాయిలో తమ ప్రతిభను చూపిస్తూ గొప్ప విజయాలు సాధిస్తున్నారని మనకెంతో గర్వ కారణమని అన్నారు. కార్యక్రమంలో శ్రీ వంశీక తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు చెస్ కోచ్ మరియు అభిమానులు స్వాగతం పలికి చిన్నారికి శాలువా కప్పి మెమొంటో అందజేశారు.




తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# భగత్ సింగ్ రాజగురు సుఖ్ దేవ్ ల ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

తెలంగాణా వీణ బాచుపల్లి

కామ్రేడ్ భగత్ సింగ్, రాజగురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ పరిధిలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ హాజరై వారు మాట్లాడుతూ షాహిద్ అంటే అమరవీరుడు అన్న బిరుదును తన పేరులోనే భాగంగా మార్చుకున్నారు అని అన్నారు. వారి ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం భవిష్యత్తు తరల యువత ముందు ఉన్నదని అన్నారు. అలాగే నేటి యువత భారత దేశ చరిత్రను తెలుసుకోకుండా సోషల్ మీడియాలో చెప్పేది నిజం అని నమ్మి. కుల,మతాల మత్తులో తోలుతున్నారని ఇకనైనా నేటి యువత మేలుకొని భగత్ సింగ్, రాజగురు,సుఖ్ దేవ్ ల ఆశయాసాధనకు ప్రపంచ వ్యాప్తంగా ముందుకు సగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వాసు తదితరులు పాల్గొన్నారు.




# మాసబ్ చెరువు పరిరక్షణ గావించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు

ఇబ్రహీంపట్నం, 23 మర్చి తెలంగాణ వీణ

రంగారెడ్డి జిల్లా, మాసబ్ చెరువు పరిరక్షణ సమితి సభ్యులందరు కలిసి శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ని కలవడం జరిగింది. మాసబ్ చెరువు పరిరక్షణ సమితి చేపట్టిన పోరాటనికి గతంలో మల్ రెడ్డి రంగారెడ్డి, మద్దతు ఇవ్వడం జరిగింది. శాసనసభ్యులుగా ఎన్నికైన తరువాత హైడ్రా దృష్టికి కూడా తీసుకువెళ్లారు. ఇటివలే మాసబ్ చెరువులో వేసిన రోడ్డు నిర్మాణం గురించి అసెంబ్లీలో ప్రస్తావించారు. తదుపరి హైడ్రా, రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు రోడ్డును తొలగించడం ప్రారంభించారు. ఈ చర్యలతో మాసబ్ చెరువు ప్రాంతంలో ఉన్న ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ రోజు మాసబ్ చెరువు పరిరక్షణ సమితి సభ్యులందరు కలిసి ఎమ్మెల్యే ని కలిసి శాలువతో సత్కరించి వారికీ ధన్యవాదాలు తెలియజేశారు. గణేష్ నిమ్మజ్జనాల సందర్భంగా వేసిన వ్యర్థాలని తొలగించాలని, చెరువు పూర్తిగా సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించి తగిన చర్యలు తీసుకోవాల్లని చెరువు యొక్క కాలువలను పునరుద్దరించాలని మాసబ్ చెరువు పరిరక్షణ సమితి సభ్యులు ఎమ్మెల్యే ని కోరడం జరిగింది. అలాగే 205 సర్వే నెంబర్ ప్రక్కకే ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరడం జరిగింది. ఈ విషయంలో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, హైడ్రా తగిన చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు. చెరువుకి సంబంధించి ఎవరు అక్రమాలకు పాల్పడ్డా ఎవరిని ప్రభుత్వం ఉపేక్షించదు అని అన్నారు. అలాగే చెరువు లో గణేష్ విగ్రహాలను వ్యర్థాలను తొలగించాలని స్థానిక మునిసిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బచ్చిగాళ్ల రమేష్, కొంతం యాది రెడ్డి, గుత్త మహేందర్ రెడ్డి, బొక్క వంశీధర్ రెడ్డి, భాస్కర్,దర్శన్, కాకుమాను సునీల్, ఆశీర్వాదం శ్యామల తదితరులు పాల్గొన్నారు.



G9 TV తెలుగు

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

For Advertisements
8328209811

Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# శ్రీ వైష్ణవి బ్రాహ్మణ అభ్యుదయ పరిషత్ ఉమ్మడి శామీర్ పేట్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 23 :

వైష్ణవి బ్రాహ్మణ అభ్యుదయ పరిషత్ నూతన అధ్యక్షుడిగా నందగిరి ఉపేందర్ రావ్ శర్మ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పరిషత్ పెద్దలు ప్రకటించారు. శ్రీ వైష్ణవి బ్రాహ్మణ అభ్యుదయ పరిషత్ ఉమ్మడి శామీర్ పేట్ మండలం బ్రాహ్మణ సంఘం తరఫున లోక కళ్యాణార్థం జగన్ గూడా నగరేశ్వర స్వామి సన్నిధిలో రుద్రాభిషేకం మహన్యాస పూర్వకంగా చేశారు. అనంతరం వైష్ణవి బ్రాహ్మణ అభ్యుదయ పరిషత్ నూతన అధ్యక్షులుగా నందగిరి ఉపేందర్ రావ్ శర్మ (లక్ష్మాపూర్), ప్రధాన కార్యదర్శిగా (కొల్తూరు) ఉపేందర్ రావు శర్మ, ఉపాధ్యక్షులుగా (అలియాబాద్) పారునంది దిలీప్ శర్మ, సహాయ కార్యదర్శిగా రాజనాల శ్రీధర్ శర్మ, కోశాధికారిగా గణపతి శివకుమార్ శర్మ, కార్యవర్గ సభ్యులుగా గట్టు మృత్యుంజయ శర్మ, త్రిగుళ్ళ సంతోష్ శర్మ, గడియారం రామకృష్ణ శర్మ, రామరాజు శ్రీకాంత్ శర్మ, వేదాటి పని కుమార్ శర్మలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.



# తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థి రైటర్ రాజుకి "సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య పురస్కారం"

తెలంగాణా వీణా హైదరాబాద్

సిద్దిపేటలో వెన్నెల సాహితి సంగమం ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనంలో పాల్గొన్న తరుణంలో డిచ్ పల్లి తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థి రైటర్ రాజు రచించిన "ఉగాది పండుగ" కవితా రచనను చదివారు. అదే సందర్భంలో కవి సమ్మేళనంలో పాల్గొన్న సందర్భంగా తన కవితను ముఖ్య అతిథులు, వెన్నెల సాహితి సంగమం సభ్యులు మరియు సాహితి మిత్రులు, రచయితలు మెచ్చుకున్నారు. ఉగాది కవి సమ్మేళనంలో పాల్గొన్న సందర్భంలో తన కవిత రచనను, తనని ప్రోత్సహిస్తూ, అభినందిస్తూ " సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య పురస్కారం" తో పాటు ప్రశంసపత్రం అందించారు. తనకు పురస్కారం ఇచ్చినందుకు వెన్నెల సాహితి సంగమం సంస్థకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ముఖ్య అతిథులు మరియు కవులు , రచయితలు పురస్కారం స్వీకరించిన సందర్భంగా రైటర్ రాజుకి అభివందనాలు తెలియజేశారు. పురస్కారం రావడంతో రాజు తన హర్షాన్ని వ్యక్తం చేశారు.




# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 23

ఆనాటి చిలిపి ఆటలు, పాటలు గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఒక చోట చేరి సందడి చేశారు. ఈ అపూర్వ సమ్మేళనానికి తూ%శీ%కుంట పరిధి లోని సమ్మర్ గ్రీన్ రిసార్ట్ వేదిక అయింది. శామీర్ పేట మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న 2004 - 05 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు ఆనాడు పాఠాలు బోధించిన అధ్యాపక బృందం పాల్గొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయులను పూలమాలలు, మెమో%శీ%టో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. భావి తరాల భవిష్యత్ కోసం బాటలు వేస్తూ ఎంతో మందిని ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించిన అధ్యాపక బృందాన్ని గౌరవించి ఘన సన్మానం చేశారు. ఉపాధ్యాయులు తమకు పాఠాలు బోధించి, వారు చూపిన బాటలో పయనించి తాము ఇప్పుడు ఈ స్థితిలో ఉన్నామని పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక గొప్ప స్థానంలో చూడాలన్నదే అటు తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయుల కల అని వారన్నారు. అయితే వారి బంగారు భవిష్యత్తును తీర్చి దిద్దడం కోసం ఒక్కోసారి ఉపాధ్యాయులు కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఆనాటి అధ్యాపకులు తమ మనసులోని మాటలను విద్యార్థులకు వివరించారు. అయితే ప్రస్తుతం విద్యార్థులందరినీ చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందని పలువురు సంతోషం వ్యక్తంచేశారు. కాగా ప్రతి సంవత్సరం కూడా ఏదో ఒక సందర్భంలో కలుసుకోవాలని పూర్వ విద్యార్థులంత కూడా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాధోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, ప్రసన్న లక్ష్మీ, ప్రసన్న దేవి, లాలయ్య, సత్యనారాయణ, మల్లేష్, ఉదయ్ కుమార్, విజయలక్ష్మీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# మాజీ సీఎం కెసిఆర్ పై మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పోరాటానికి సంపూర్ణ మద్దతు

## మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 23

మాజీ సీఎం కెసిఆర్ పై గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి చేస్తున్న పోరుబాట పాదయాత్రకు ఆదివారం షామీర్ పేట శివారులో సంఘీభావం ప్రకటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన పథకాలు, వివిధ శాఖలో చోటుచేసుకున్న అవినీతిపై విచారణ జరుగుతున్నట్లు స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేస్తే ఎంతటి వారైనా బాధ్యులు కావాల్సిందేనని అన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించడం కెసిఆర్ కు తగదని హితవు పలికారు. మళ్లీ అధికారంలోకి వస్తామని ఆయన అనడం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను భ్రమల్లో ముంచడమేనని ఎద్దేవా చేశారు. గజ్వేల్ మాజీ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పేరిట గజ్వేల్ లో చేపట్టిన పథకాల్లో అవినీతి, అక్రమాలు చోటు చేసుకోవడంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు కెసిఆర్ న్యాయం చేయాలన్నదే తన డిమాండ్ అని పేర్కొన్నారు. సర్వం కోల్పోయిన బాధితులకు స్థానిక ఎమ్మెల్యేగా కేసీఆర్ అండగా నిలవాలని, నిర్వాసితుల పేరిట దోచుకున్న నిధులపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు.



అంతేకాకుండా కెసిఆర్ ఫా%శీ%హౌజ్ వీడి అసెంబ్లీకి రావాలని, గజ్వేల్ ప్రజల సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని, తద్వారానే తాను పొందిన రూ 58 లక్షలు జీతభత్యాలకు న్యాయం జరుగుతుందని, స్పందించని పక్షంలో కేసీఆర్ ను ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేయాలని స్పష్టం చేస్తూ సోమవారం రాష్ట్ర గవర్నర్ కు వినతి పత్రం అందించనున్నట్లు వివరించారు. కాగా నర్సారెడ్డి, అంక్షారెడ్డి చేపట్టిన పోరుబాట పాదయాత్రకు కార్పొరేషన్ చైర్మన్లు కల్వ సుజాత, వెన్నెల, పిసిసి ప్రతినిధి హరి వర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూ%శీ%రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, తదితరులు సంఘీభావం ప్రకటించారు.

# తిరుమల శ్రీవారి దర్శన లేఖ అనుమతిపై ఎమ్మెల్సీ కృతజ్ఞతలు

తెలంగాణా వీణా హైదరాబాద్

తిరుమల శ్రీ వారి దర్శనానికి తెలంగాణా సిపారసు లేఖల ను అనుమతించినందుకు చొరవ తీసుకున్న ఇద్దరు సీ ఎం లకు ఎమ్మెల్సీ బల్ మురి వెంకట్ ధన్యవాదములు తెలిపారు, ఇందుకు చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఏ పి. సీ ఎం. నారా చంద్రబాబు నాయుడు కు ధన్యవాదములు తెలుపుతూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. అనంతరం టి టి డి చైర్మెన్ బి ఆర్ నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



సోమవారం 24 మార్చి 2025

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుస్తాం...

హైదరాబాద్



# కమనీయంకడు రమణీయం శ్రీవారి కళ్యాణం.

## స్వామి వారి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖ సినీ ప్రముఖులు

### దర్శకులు వంశీ పైడిపల్లి, సతీష్ వెగ్నేష, జబర్దస్త్ వేణు (బలగం), రచయిత చిన్ని కృష్ణ, నటులు బలగం మైమ్ మధు, సురేందర్ రెడ్డి తదితరులు


తెలంగాణా వీణా

హైదరాబాద్





నిజామాబాద్ జిల్లా మోపాల మండలం నర్సింగ పల్లి ఇందూరు తిరుమల ఆలయం లో స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.స్వామి వారి కళ్యాణం అంటే లోక కళ్యాణం.... స్వామి వారి కళ్యాణం చూస్తేనే సకల పాపాలూ పోతాయి.. దేవనాథ జీయర్ స్వామి మరియు గంగోత్రి రామానుజదాసు స్వామి,బ్రహ్మోత్సవాల్లో భాగంగా 4వ రోజు స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.. స్వామి వారి కళ్యాణంలో పాల్గొంటే కన్యాదాన ఫలం వస్తుందని దేవనాథ జీయర్ స్వామి అన్నారు. ఉదయం యజ్ఞ కార్యక్రమం ముగిసిన తరువాత స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో పరిసరాలు భక్తులతో నిండిపోయింది. ఈ కార్యక్రమాల్లో దేవనాథ జీయరు స్వామి, ఆచార్య గంగోత్రి రామానుజదాస్ స్వామి , ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్,లు ఆనందంగా చేసిన నృత్యాలు ప్రేక్షకుల ను ఆనందింప జేశాయి. నర్సింహారెడ్డి, విజయసింహ రెడ్డి, నరాల సుధాకర్,ఎంపీటీసీ రాములు, పృథ్వీ, నర్సారెడ్డి, ప్రసాద్, రాజేశ్వర్, రమేష్, భాస్కర్, నరేందర్, మురళి, రాజేశ్వర్, యాజ్ఞాచార్యులు శిఖామణి, సత్యనారాయణ స్వామి శ్రీకర్ కుమారాచార్యులు, రోహిత్ కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆటోను ఢీకొన్న లారీ

తెలంగాణ వీణ, చేగుంట

చేగుంట మండలం మక్కారాజ్ పెట్ పెద్దమ్మ గుడి దగ్గర ఆటో ను ఢీకొన్న లారీ,గాజ్వెల్ నుండి చేగుంట కు వస్తున్న లారీ, చేగుంట నుండి మక్కారాజ్ పెట్ కు వెళ్తున్న ఆటో ను మూల మలుపు దగ్గర ఎదురుగా వచ్చి ఢీకొన్నడం జరిగింది, ఆటోలో ప్రయాణిస్తున్న మదాని చందు కు తీవ్ర గాయాలయ్యాయి, అతని అంబులెన్స్ లో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, చేగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు









# వర్షపు నీటి ముంపు ప్రజలకు భోజన సౌకర్యం కల్పించిన చేసిన కాంగ్రెస్

తెలంగాణ వీణ, హైదరాబాద్:

ఇటీవల కురిసిన వర్షానికి నాచారం అంబేద్కర్నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మోకాళ్లలోతు నీరు రోడ్లపై ఇండ్లలోకి వచ్చిచేరడంతో నాచారం అంబేద్కర్ నగర్ ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు. దీంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ప్రజలకు బోజనాలు ఏర్పాటు చేసి వంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ నూతన కంటి రాజు, టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ హెచ్ఎర్ మోహన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొల్లం నరేష్ మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికే ఇలా ఇండ్లలోకి వర్షపు నీరు వచ్చిచేరడంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కార్యదర్శి చిలుక నరేష్, ఏర్పుల సుజాత, టిహెచ్, బాల్ రాజ్, గ్రద్ద క్రాంతి, ఎన్ఎస్ఈయూఐ అధ్యక్షులు గౌడెల్లి రాకేష్, చందానాయక్, రాజశేఖర్, అబ్రహం, గౌరెల్లి సావిత్రితో పాటు పలువురు పాల్గొన్నారు.



# యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు

నాగర్ కర్నూల్ మార్చ్ 23, తెలంగాణ వీణ

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ దేశంలో యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు పిలుపునిచ్చారులి.ఈ దేశంలోనరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలు ఊడగోడుతున్నారని పరిశ్రమలు మూత పడుతున్నాయని యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఉద్యమం చేయాలని వారు అన్నారు. భగత్ సింగ్ రాజు గురు సుఖదేవులు ఈ దేశ స్వతంత్రం కోసం నవ్వుతూ ఉరి కంభం ఎక్కారని అన్నారు. ఈ దేశంలో బ్రిటిష్ వాళ్ళు 200 సంవత్సరాలు సహజ వనరులు సంపద దోచుకెళుతుంటే ఈ దేశంలో ఉండే సామాన్యులకు విముక్తి కలగాలని ఉద్యమం చేసినా మహా గొప్ప యోధుడు భగత్ సింగ్ అని కొనియాడారు. భగత్ సింగ్ ఏ కలలు కన్నారు దానికి విరుద్ధంగానే పాలకులు పాలిస్తున్నారని పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని ఈ దేశ ప్రజలకు ఇంకా స్వతంత్ర ఫలాలు అందడం లేదని కూడుగూడు లేని కోట్లాదిమంది ఆకలి చావులులి సంభవిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లిఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం సిపిఎం పార్టీ నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని ప్రజా పోరాటంలో మమేకమై రాబోయే కాలంలో సామాన్య ప్రజలు కదిలి రావాలని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను విస్మరిస్తూ పాలన కొనసాగిస్తున్నారని హామీల అమలుకై ఉద్యమం చేయాలని యువతను వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు కందికొండ గీత సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య సిపిఎం సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఏ యాదయ్య డివైఎఫ్ఐ జిల్లా నాయకులు నాగపూర్ మధు సిపిఎం వెంకటేష్ రవి కుర్మయ్య వెంకటయ్య కాజా రాజు కృష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలు

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా మార్చి-23 తెలంగాణ వీణ

గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. సుల్తానా బాద్ మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యం లో ప్రతి ఇంటి నుండి కుటుంబ సభ్యులతో మహిళలు బోనాన్ని ఎత్తుకొని డప్పు చప్పు లతో, శివసత్తుల పూనకాలతో పురవీధుల్లో తిరుగుతూ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనం తరం భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి, అమ్మవారి దీవెనలు అందుకున్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కె ట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు లు హాజరై, పోచమ్మ బోనాలు ఎత్తు కున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వర్షాలు బాగా కురిపించి ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి, కొయ్యడ శ్రీనివాస్ , పొడేటి వెంకటేష్ , అంతటి సాగర్ , కెక్కేర్ల శ్రీనివాస్, అనపురం శ్రీనివాస్ , కొయ్యడ రమేష్,పొన్నం శ్రీనివాస్, బాలసాని కరుణాకర్, అణపురం సతీష్ , కొయ్యడ ఎల్లయ్య,వేముల శ్రీకాంత్ , అంతటి చిరంజీవి, మంద రంజిత్,మంద శివ లతోపాటు గౌడ సంఘం నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# జాతీయ విలువిద్య పోటీలలో బంగారు పతకం కైవసం చేసుకున్న తెలంగాణ బాలిక హాస్య

ఇబ్రహీంపట్నం, 23 మర్చి తెలంగాణ వీణ






రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం తుర్క యాంజాల్ మున్సిపాలిటీ. గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగుతున్న 14వ ఎన్ టీ పి సి చెరుకూరి లెనిన్ వోల్గా మెమోరియల్ జాతీయ ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం, హయత్ నగర్ కు చెందిన 12 సంవత్సరాల మామిడిపల్లి హాస్య అండర్-13 బాలికల రికర్వు విభాగంలో బంగారు పతకం గెల్చుకుంది. 89 మంది పోటీ పడగా రజత పతకం ఆంధ్రప్రదేశ్ కు, కాంస్య పతకం మహారాష్ట్రకు దక్కేయి. హైదరాబాద్ రమాదేవి పబ్లిక్ స్కూల్ లో 7వ తరగతి చదువుతున్న మామిడిపల్లి హాస్య, గుర్రంగూడ ఈగిల్స్ ఆర్చరీ అకాడమీలో కోచ్ నూతన్ దగ్గర శిక్షణ పొందింది.ఉదయం 5.00 గంటల నుండి 7.30 వరకు శిక్షణ, కఠోర సాధన చేసి బంగారు పతకాన్ని సాధించింది. తన గెలుపులో తన తల్లితండ్రులు శ్రీధర్ మనిత, కోచ్ నూతన్ కుమార్ కీలక పాత్ర పోషించారు. గత సంవత్సరం జరిగిన ఐ సి ఎస్ ఈ జాతీయ పోటీలలో బంగారు, రజత పతకాలు హాస్య గెలుచుకుంది. ప్రస్తుతం సాధించిన స్కోర్ హాస్య 349/360 పాయింట్లు, స్వర్ణం తెలంగాణ, శివాని 343/360 పాయింట్లు, రజతం ఆంధ్ర ప్రదేశ్, వైదేహి 342/360 పాయింట్లు, మహారాష్ట్ర, తెలంగాణ బాలిక స్వర్ణం గెలుపు పై తెలంగాణ రంగారెడ్డి ఆర్చరీ అసోసియేషన్ లు హర్షం వ్యక్తం చేశాయి.

# భగత్ సింగ్ గారి 94వ వర్ధంతి

## బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు

## అప్పల మాసయ్య యాదవ్.

నాగర్ కర్నూల్ మార్చ్ 23, తెలంగాణ వీణ




భగత్ సింగ్ గారు 1907వ సంవత్సరం సెప్టెంబర్ 27వ తేది పంజాబ్ రాష్ట్రం లోని ల్యాల్ పూర్ గ్రామంలో జన్మించాడు భారతదేశం స్వాతంత్ర్యం కోసం ఆంగ్లేయుల చర నుండి మాతృభూమి విముక్తి కోసం తక్కువ చిన్న 24 సంవత్సరాల వయసులో తన ప్రాణాన్ని త్యాగం చేసిన దేశ భక్తుడు, స్వాతంత్ర్య పోరాట యోధుడు, స్వాతంత్ర్య అమర వీరుడు భగత్ సింగ్ 1931 సంవత్సరం మార్చి 31 సంవత్సరం మార్చి 23వ తేది మరణించాడు కావున భగత్ సింగ్ గారి 94వ వర్ధంతి సందర్భంగా నేడు స్మరించుకుంటూ భగత్ సింగ్ కి ఘన నివాళి అర్పించిన బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు అప్పల మాసయ్య యాదవ్.

# వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో తాగు నీటి సమస్య రావద్దు

**దామర గ్రామానికి ధర్మసాగర్ నుండి నీళ్ళు అందించడానికి పైప్ లైన్ కోసం తక్షణమే 20 లక్షల రూపాయలు మంజూరు**

**నియోజకవర్గంలో పారదర్శంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక జరగాలి**

**రేషన్ షాపుల్లో ఉగాది నుండి సన్న బియ్యం పంపిణీ జరగాలి**

**కొత్త రేషన్ కార్డుల అర్హుల ఎంపిక ప్రాసెస్ పూర్తి చేయాలి**

**రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ కుల వృత్తులు ఉపాధి కల్పన పై గ్రామాల్లో అవగాహన కల్పించాలి**

**మండల ,జిల్లా అధికారులు సమన్వయం చేసుకొని సమస్య పరిష్కారానికి చౌరవ చూపాలి**

**హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

**కరీంనగర్ బ్యూరో తెలంగాణ వీణ**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని మూడు జిల్లాల్లో ఉన్న ఏడు మండలాల్లో వేసవి కాలం దృష్ట్యా తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిద్దిపేట, కరీంనగర్ , హనుమకొండ జిల్లాల అడిషనల్ కలెక్టర్ లు ,జిల్లా, మండల స్థాయి అధికారులు ,పంచాయతీ సెక్రటరీ లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో తాగు నీటితో పాటు ఇతర ఏ సమస్యలు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సమస్య నా దృష్టికి తీసుకురాకుండా అధికారులు సమస్య పరిష్కారం చేయకుండా ప్రజలు ఇబ్బందులు పడితే అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు.గ్రామాల్లో తాత్కాలిక బావులు ,బోర్లను తీసుకొని పైప్ లైన్ మోటార్లు బిగించి నీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోనీ ఏ ఏ గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయని మంచి నీటి సమస్యలు కాకుండా రోడ్లు ఇతర ఏ సమస్యలు ఉన్నా ఆరా తీశారు. గ్రామాల్లో ఉన్న సమస్యల పై ఇప్పటికే ఉన్న ప్రొసీడింగ్స్ ను మూడు రోజుల్లో క్లియర్ చేస్తామని తరువాత సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఎల్కతుర్తి మండలం ధామర గ్రామంలో మంచి నీటి కి ఇబ్బందులు ఉండడం ధర్మసాగర్ నుండి దామర పైప్ లైన్ వేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే 20 లక్షలు మంజూరు చేశారు. %=ఔ% సమస్యల పై టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్య పై పిర్యాదు చేయాలన్నారు. నవాబ్ పేట లో వాగులో ఉన్న బావి నుండి పైప్ లైన్ కోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీ, మండల అధికారులు ,జిల్లా అధికారులు ,%ూజు, ఐజు,జుజు,ూజ% లందరూ సమన్వయం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు అయ్యాయని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఆదేశించారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు రావాలన్నారు. ఇళ్లు లేని పేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఇందులో రాజకీయ ప్రభావం ఉండదన్నారు. త్వరలోనే లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా వారికి సహకరించాలని సూచించారు.ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లబ్దిదారులకు కచ్చితంగా సన్న బియ్యం పంపిణీ చేయాలని ,దొడ్డు బియ్యం కలపడం ,ఇప్పటికే ఉన్న దొడ్డు బియ్యం ఇవ్వడం లాంటివి చేయవద్దని సూచించారు.కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియకు ఎంపిక ప్రాసెస్ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఉన్న మూడు జిల్లాల పరిధిలో రేషన్ కార్డుల లబ్దిదారుల ఎంపికకు మీ సేవ ,ప్రజా పాలన ద్వారా గ్రామ సభల్లో వచ్చిన అప్లికేషన్ లలో అర్హుల ఎంపిక పూర్తి చేయగానే రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు రైతులకు ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు సమన్వయం చేసుకొని కొనుగోలు ప్రక్రియ జరగాలి. అధిక తూకం చేస్తే చర్యలు ఉంటాయి. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద వాటర్ , లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న రాజీవ్ యువ వికాసం గ్రామ స్థాయి వరకు వెళ్ళలిం ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ లకు అర్హులైన వారికి కుల వృత్తులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి 50 వేల నుండి 4 లక్షల వరకు ఆర్థిక సహాయం చేయడానికి ఇప్పటికే అప్లికేషన్లు ప్రారంభం అయ్యాయి.దీనిని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపయోగించుకునేల అవగాహన కల్పించాలనీ సూచించారు. నియోజకవర్గంలో ఉన్న ఈజిఎస్ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రైతు రుణమాఫీ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ ,సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఒక హుస్నాబాద్ నియోజకవర్గంలోని 250 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందన్నారు.సమీక్ష సమావేశంలో కరీంనగర్ , సిద్దిపేట ,హనుమకొండ, మూడు జిల్లాల అడిషనల్ కలెక్టర్లు ,మండల అధికారులు ,హుస్నాబాద్ అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీ లు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే ఏకైక పార్టీ సిపిఐ

**సిపిఐ నగర కార్యదర్శికసిరెడ్డి సురేందర్ రెడ్డి**

**కరీంనగర్ తెలంగాణ వీణ**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పోరాడే పార్టీ సిపిఐ అని కసిరెడ్డి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. సిపిఐ మారుతీ నగర్ శాఖ సమావేశం గామినేని సత్తయ్య అధ్యక్షతన హౌసింగ్ బోర్డ్ చౌరస్తాలో జరిగింది. చౌరస్తాలో ఏర్పాటుచేసిన సిపిఐ పతాకాన్ని సురేందర్ రెడ్డి ఎగరవేశారు. లిఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లు గడిచిందని గత వందేళ్లుగా పార్టీ అనేక ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేసి ప్రజా సమస్యల పరిష్కారం కి కృషి చేసిందని ఆయన తెలిపారు. కరీంనగర్ నగరంలో ఉన్న అనేక సమస్యలపై సమరశీల పోరాటాలు చేసిన పార్టీ సిపిఐ అని నగరంలో వేలాదిమందికి ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చిన పార్టీ అని రేషన్ కార్డులు, వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్ల కోసం అనేక పోరాటాల్లో ప్రజలను భాగస్వామ్యం చేసి పెన్షన్లను సాధించిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కరీంనగర్ నగరంలో స్మార్ట్ సిటీ పేర కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని గత ప్రభుత్వ హయంలో జరిగిన అవినీతి పై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. మారుతీ నగర్లో డ్రైనేజీ సమస్య ఉందని ఎప్పుడు పాతకాలపు డ్రైనేజీలు ఉండడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. లిసిపిఐ నగర సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు మాట్లాడుతూలి మారుతి నగర్, హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలో డంపు యార్డ్ నుండి వచ్చే గాలి వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత మున్సిపల్ పాలకవర్గం,బిఆర్ఎస్ ప్రభుత్వంలో నగరంలోని ప్రజలకు 24 గంటల నల్లా నీరు ఇస్తామని మాయ మాటలు చెప్పారని నేటికీ 24 గంటల నల్లా నీరు సౌకర్యాన్ని కల్పించకపోవడం గత పాలకుల చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. గత పాలకవర్గ హయాంలో జంక్షన్ల ఆధునీకరణ పేరా కోట్ల రూపాయలు పందికొక్కుల తిన్నారని దీనిపై విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత మేయర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల పేరా జరిపిన అవినీతి అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి అక్రమ ఆస్తులను లాక్కోవాలని అన్నారు. లిఈ శాఖ సమావేశంలో తోట కృష్ణయ్య, నాంపల్లి శంకర్, శ్రీనివాస్,నగునూరి రమేష్,మొహమ్మద్ ఆరిఫ్, కొట్టే రమేష్, కే రవి తోటస్వామి,డి రాజు,నానవేణి రాజు, తిరుమల స్వామి, నరసయ్య,రమేష్, కలీం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# రజతోత్సవ సన్నాహ సమావేశానికి తరలిన బిఆర్ఎస్ నాయకులు

**సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మార్చి-23తెలంగాణ వీణ**

పెద్దపల్లి బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో జరుగుతున్న రజతోత్సవ సన్నాహక సమావేశానికి భారీగా తరలి వెళ్ళిన పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, గొట్టం మహేష్ రమేష్ ప్రభాకర్ రఫీక్ వాహిద్ తదితరులు సన్నాహ సభకు వెళ్లడం జరిగింది..



# ఉద్యమకారులు,కళకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**వేములవాడ తెలంగాణ వీణ**

ఆదివారం రోజున వేములవాడ పట్టణం తిప్పాపూర్ బస్టాండ్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్యబస్సు యాత్ర ఉద్యమ నాయకులు, ఉద్యమ నాయకురాల్లకు కళాకారులరాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి స్వాగతం పలుకుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా లోని వేములవాడ పట్టణానికి విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు తో పాటు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పట్లోల సురేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి, %ఙఖఫీ% టీవీ ఛానల్ చైర్మన్ వెంగళ భాస్కర్, ఉప అద్యక్షుడు మల్లూరి అనిల్ కుమార్, వీరస్వామి మీడియా ప్రతినిధి తాడూరి గగన్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ %తీఎ% భూపాల్, గ్రేటర్ నాయకులు దయానంద్, జగన్ యాదవ్, చారి, 1969 వ సం" ఉద్యమకారుడు కొండస్వామి, సుదర్శన్ రావు యాదవ్, శివకుమార్ నేత. ఫోరం ఆఫీస్ ఇంచార్జి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. ఉద్యమకారులందరికీ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్లపోశెట్టి ఘనంగా సత్కరించి రాజన్న లడ్డు ప్రసాదాన్ని అందజేశారు ,అనంతరం ఏములాడ రాజన్నకు మొక్కులు చెల్లించారు, తడంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి పుష్పాంజలి సమర్పించారు.21ఏప్రి ల్ 2025తేదీన జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లినరి గోడ పత్రికను ఆవిష్కరణ చేసి యాత్ర ప్రారంభమై అక్కడి నుండి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి రాజన్నకు మొక్కులు చెల్లించి అక్కడే ముగింపు చేసి ఉద్యమకారులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేయనైనది అనంతరం జత్యాల జిల్లా వెళ్తున్నారని కళాకారుల రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి తెలియజేసారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యమకారుల కళాకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ 250 గజాల జాగ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారులను గుర్తించటానికి ఒక కమిటీ వేయాలని ఉద్యమకారుల కళాకారులు అందరికీ గుర్తింపు కార్డులను అందజేయాలి అలాగే ఉద్యమకారులకు కళాకారులకు నెలనెలకు 25000 రూపాయల గౌరవ వేతనము అందజేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ఉద్యమకారులు, ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి,రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు బొజ్జ





కనకయ్య, జిల్లా కళాకారుల న్యాయ సలహ దారులు నేరళ్ళ తిరుమల్ గౌడ్, ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో ఆర్డినేటర్ బొడ్డు రాములు,జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య అధ్యక్షులు సావణ పెల్లి శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల అధ్య క్షులు వారాల దేవయ్య,రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల ఫోరం ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్ , బుర్రి శంకరయ్య,బొడ్డు నారాయణ, ఆడేపు చందు, గుమ్మడి రాజేశం గౌడ్,మారుపాక శంకర్,ప్రధాన కార్యదర్శి మనువాడ లక్ష్మీనారాయణ ,జిల్లా కోశాధికారి రమేష్ చారి, వివిధ మండలాల అద్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు మహిళ కళాకారుణీల అధ్యక్షురాల్లు.. దొంగరి లక్ష్మీరాజం, వేదిరే రవి, పోకల రమేష్, ఎరుపుల దేవయ్య, ఎర్ర దేవయ్య,మొగిలోజి లక్ష్మీరాజం, బిల్లా వెంకట్ నర్సు,వీర్నపల్లి కిషన్ వనం రాజయ్య సుద్దాల దేవయ్య ,వినీత్, పెంద్యాల బాల్రెడ్డి, అక్క పెల్లి లక్ష్మీనారాయణ,మహిళా కోలాట కళాకారులు పడిగల స్వప్న, పల్లికొండ గౌతమి పెద్ద మేకల లక్ష్మి పందిరి విజయ 13 మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో పాటు150 మంది కళాకారులు పాల్గొన్నారు..

# నాగర్ కర్నూలు జిల్లా కేంద్రము లో తనిఖీలు

**సూపర్ మార్కెట్ , టీ స్టాళ్లు ముమ్మరంగా తనిఖీలు..**

**టీ స్టాల్ లో నాసరకమైన చాయ్ పత్తి వాడొద్దని హెచ్చరిక..**

**ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి మనోజ్**

**నాగర్ కర్నూల్ మార్చ్ 23, తెలంగాణ వీణ**

జిల్లాలోని సూపర్ మార్కెట్లలో నాసిరకమైన వస్తువులతో పాటు కాలం చెల్లిన వస్తువులను అమ్మకాలు జరుపుతున్నారని ఫిర్యాదులు అందడంతో శనివారం నాగర్ కర్నూల్ ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి మనోజ్ జిల్లా కేంద్రంలోని మోర్ సూపర్ మార్కెట్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులోని వస్తువులను నాణ్యత ప్రమాణాలు కాలం చెల్లిన బార్కోడ్ వంటి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మోర్ సూపర్ మార్కెట్ పై కేసు నమోదు చేయడంతో పాటు మరికొన్ని పదార్థాలను టెస్టింగ్ కోసం ల్యాబ్ కు పంపినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పరిసరాల్లో ఉన్న ఆన్ ఆంటీ టీ స్టాల్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ప్రజారోగ్యంపై ప్రభావం చూపే నాసిరకమైన టీ పొడి వాడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. టీ గ్లాసులు వాటర్ జగ్గు ఇతర పరిసరాలు సూచి శుభ్రత పాటించాలన్నారు.



# ఆర్యవైశ్య సంఘం నూతన మండల అధ్యక్షులుగా బేజిగం నాగరాజు

**తెలంగాణ వీణమొగుళ్ళ పల్లి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు స్థానిక అమ్మ గార్డెన్ లో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పవిత్రం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఎన్నికలను నిర్వహించడం జరిగింది. మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడుగా బెజిగం నాగరాజు, గౌరవ అధ్యక్షులుగా గుండ బిక్షపతి, బజ్జూరి వీరన్న, కోశాధికారిగా బజ్జూరి వీరరాఘవులు, మండల యూత్ అధ్యక్షునిగా పుల్లూరి సాయినాథ్, ప్రధాన కార్యదర్శిగా బజ్జూరి శ్రీరామ్, కోశాధికారిగా దుగ్గిశెట్టి ప్రదీప్, సహాయ కార్యదర్శిగా సుద్దాల నారాయణమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు తెలిపారు. నూతన మండల అధ్యక్షునిగా ఎన్నికైన బేజిగం నాగరాజు మాట్లాడుతూ. మండలంలోని ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా నాయకులతో కలసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన ఆర్యవైశ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తణుకు శ్రీనివాస్, కోశాధికారి గ(రెపల్లి అనిల్ కుమార్, మజ్జురి రాఘవులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ కుంజ రాము 20వ వర్ధంతి సభకు తరలిరండి.

## - తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ.

**బయ్యారం,తెలంగాణ వీణ,మార్చ్ 23.**

బయ్యారం మండల కేంద్రంలో ఆదివాసీ లిబరేషన్ టైగర్ వ్యవస్థాపక కార్యదర్శి కుంజ రాము 20వ వర్ధంతి పోస్టర్ ను తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్షుడు అలెం కృష్ణ ఆవిష్కరించారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మోకాళ్ల పల్లి గ్రామంలో మార్చ్ 27 న నిర్వహించే కామ్రేడ్ కుంజ రాము 20 వ వర్ధంతి సభ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని తుడుం దెబ్బ నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందబ్బా రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ ఆదివాసి స్వయం పాలన కావాలని,ఐదో షెడ్యూలు ప్రకారం ఆదివాసీ లకు ప్రత్యేక రాష్ట్రం కావాలని వారు కోరారు. ఈ వర్ధంతి సభ కు ఆదివాసి సమాజం,ఆదివాసి విద్యార్థులు, మేధావులు, ఉద్యోగస్తులు, ప్రజా శ్రామికులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము,రాష్ట్ర కార్యదర్శి బుర్కా యాదగిరి,తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం, తుడుం దెబ్బ బయ్యారం మండల అధ్యక్షుడు అలెం కృష్ణ,కుంజ పాపయ్య,తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ త్యాగం స్ఫూర్తిదాయకం

## ఆయన ఆశయాలను యువత

## ఆదర్శంగా తీసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, 23 మర్చి తెలంగాణ వీణ**

రంగారెడ్డి జిల్లా, మంచాల మండలం అరుట్ల. భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున ఆరుట్ల గ్రామ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. దాస్య శృంఖలాలను విముక్తి చేయడానికి ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన వీరుడని చిరునవ్వుతో ఉరికంభం ఎక్కి తనను చంపినా తన ఆశయాలను చంపలేరు అంటూ ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు ఇస్తూ మరణించాడని అలాంటి పోరాట యోధుడిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ ముదిరాజ్, మాజీ మంచాల మండలం అధ్యక్షులు ముచ్చర్ల వెంకటేష్, గ్రామ కార్యదర్శి రమేష్ ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ వేదిరే రమణారెడ్డి, మార సురేష్, మాజీవార్డు సభ్యులు సురేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, వాస్పరి కుమార్, ఎండీ .గాలిబ్ భాయ్, ఎండీ . ఇమ్రాన్,జక్కుల యాదగిరి, కోరే శ్రీను, మోహన్ రెడ్డి, లాలగారి గణేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు మంకు ప్రవీణ్, రైనా ముదిరాజ్, దూసరి రాజు,ఎండీ .అశు, ఆర్ల శ్రీకాంత్, వెంకటేష్, తిమ్మగల్ల గౌతమ్, జంగయ్య, ప్రభాకర్ లింగస్వామి, రాజు, మధు, గ్రామ పెద్దలు కృష్ణయ్య, పాండు, పుల్లారెడ్డి, యాదయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్

**తెలంగాణ వీణ/చిన్నశంకరంపేట**

పోలీసులు సోమవారం హైదరాబాదులో కమిషనరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా ఆదివారం ముందస్తుగా పోలీసులు ఆశా వర్కర్లను అరెస్టు చేశారు. అనంతరం ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు దేవమ్మ మాట్లాడుతూ.. ఆశా వర్కర్ల హక్కుల సాధన కోసం చేసే పోరాటాన్ని ఎవరు ఆపలేరని అన్నారు



# 1997-1998 టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నాగర్ కర్నూల్ మార్చ్ 23, తెలంగాణ వీణ**

1997-1998 టెన్త్ క్లాస్ బ్యాచ్ వెన్న చర్ల గ్రామము పెద్ద కొత్తపల్లి మండల్ నాగర్ కర్నూల్ జిల్లా,పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సమావేశం శుభమస్తు ఫంక్షన్ హాల్ నాగర్ కర్నూల్ యందు నిర్వహించడం జరిగినది.

ఇట్టి కార్యక్రమంలో గురువర్యులు మరియు స్నేహితురాలు, స్నేహితులు కలిసిన శుభ సందర్భంలో తమ యొక్క చిన్ననాటి అనుభూతులను అనుభవాలను హావభావాలను పంచుకుంటూ జీవితమంటే పూలపాన్పు కాదు. ఎన్నో సమస్యలు, ఒడిదుడుకులు, సవాలతో కూడిన బాధ్యత పరమైన జీవితము కాబట్టి బాల్యమిత్రులు మాట్లాడుతూ తాము ఎదుర్కొన కష్టసుఖాలను పాలు పంచుకోవడం జరిగినది. అదేవిధంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చాలా చక్కటి అనుభవాలను సందేశాలను ఇవ్వడం జరిగినది. కార్యక్రమంలో గురువర్యులు అయిన ఇంగ్లీష్ మాస్టారు సుధాకర్ సార్ గారు, మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయుడు కృష్ణయ్య సార్ గారు, తెలుగు పండితులైన బాలరాజు గణిత బోధకులు అయినా ప్రకాష్ శర్మ గారు, తెలుగు బోధకులు అయిన సత్యనారాయణ రెడ్డి . స్నేహితురాలు స్నేహితులు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగినది.



# నేడు వాసవి క్లబ్ కమిటీ ప్రమాణస్వీకారం

## అధ్యక్షులుగా చిదిరాల నవీన్ కుమార్ .

## ముఖ్య అతిథులుగా గార్లపాటి శ్రీనివాసులు

## వేంశెట్టి కిషోర్ కుమార్

## విశిష్ట అతిథులుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## హనుమాండ్ల. ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తొర్రూరు మార్చ్ 22(తెలంగాణ వీణ)**

నేడు తొర్రూర్ వాసవి క్లబ్ అధ్యక్షునిగా చిదిరాలు నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి రాంబాబు, కోశాధికారిగా గోపారపు.నిరంజన్ ప్రమాణ స్వీకారం తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని రామా ఉపేందర్ గార్డెన్ లో అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారం కలదు. ఇట్టి కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా గార్లపాటి శ్రీనివాసులు వేమిశెట్టి కిషోర్ కుమార్ అతిథులుగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విరెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి, మరియు వాసవి క్లబ్ అతిరథ మహారాజులు హాజరవుతున్న కార్యక్రమానికి తొర్రూర్ వాసవి క్లబ్ సభ్యులు కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయగలరని వాసవి క్లబ్ కమిటీ వారు ఆహ్వానించుచున్నారు.



# లింగాల మండల ఫోటోగ్రాఫర్లు కమిటీ ఎన్నిక

**నాగర్ కర్నూల్ మార్చ్ 23, తెలంగాణ వీణ**

అచ్చంపేట్ తాలూకా ఫోటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారంలింగాల మండల కమిటీ వేయడం జరిగింది లింగాల మండల ప్రెసిడెంట్ గా మెరుగు భాస్కర్ ప్రధాన కార్యదర్శి గా మోర గణేష్ కోశాధికారి గ ఎం డి సుల్తాన్ ను ఏకగ్రీవంగా అందరూ లింగాల మండల ఫోటోగ్రాఫర్లు ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లోజిల్లా ప్రధాన కార్యదర్శి సుర్వి కృష్ణ అచ్చంపేట్ అధ్యక్షులు తాటికొండ గిరి తాలూకా కోశాధికారి నాయకపు సళేశ్వరం,లింగాల మాజీ అధ్యక్షులు రొడ్డ రేణు సీనియర్ ఫోటోగ్రాఫర్ ఆనంద్ వెంకటేష్ రఘు రాజు శివ సంతోష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు



# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 2 ట్రాక్టర్లు లారీ పై కేసు నమోదు చేసిన కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి

**కల్వకుర్తి మండలం మార్చి 23 తెలంగాణ వీణ**

ఆదివారం తెల్లవారుజామున డిండి చింతపల్లి నుండి ఒక లారీ అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా కల్వకుర్తి మండలం జెపి నగర్ దగ్గర మరియు రెండు ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక తరలింపు చేస్తుండగా కల్వకుర్తి లో పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు



# సర్దార్ షహీద్ భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

**కల్వకుర్తి మండలం మార్చి 23 తెలంగాణ వీణ**

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో మహబూబ్నగర్ చౌరస్తాలో సర్దార్ షహీద్ భగత్ సింగ్ 94వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్ననాటి నుండే ఆంగ్లేయుల పరిపాలన వారి దోపిడీ విధానం పరదేశ పాలకుల పెత్తనం పై తిరుగుబాటు చేశాడని కేవలం 23 సంవత్సరాల వయసులో దేశం కోసం ప్రాణాలు లెక్కచేయకుండా ఆయన సహచరులైనటువంటి రాజగురు సుఖదేవులతో పాటు దేశ స్వతంత్రం కోసం ఉరికంభం ఎక్కిన సమరసిల పోరాటయోధుడని ఆన్నారు. 1907లో సర్దార్ కిషన్ సింగ్ విద్యావతి దంపతులకు జన్మించిన భగత్ సింగ్ వారి బంధువులు కుటుంబ సభ్యులు అంతా దేశ విముక్తి పోరాటంలో ఉన్నారని వారి స్ఫూర్తితో 11 ఏళ్ల వయసునుండే స్వతంత్ర పోరాటంలో పాల్గొనటమే కాకుండా అనేక రచనలు చేశాడని, ఆయన రాసిన వ్యాసాలు ప్రజలను కదిలించాయని తెలిపాడు.

ఈనాడు ఆయన చరిత్రను కనుమరుగు చేయటం కోసం పుస్తకాలలో పాఠ్యాంశాల నుండి తొలగించడం ప్రభుత్వ కార్యాలయంలో ఫోటోలు తీసివేయడం చూస్తే బాధ కలుగుతుందని ఆయన పోరాట స్ఫూర్తిని నేటి యువత అర్థం చేసుకుని దేశం కోసం దేశ ప్రజల కోసం తమ వంతు కృషి చేయాల్సినటువంటి అవసరం ఉన్నదని ఆనాడు స్వాతంత్రం కోసం జాతీయ మతం కులం ప్రాంతం అని తేడా లేకుండా పోరాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు యుటిఎఫ్ మాజీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు రామార్జున్ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. శ్రీనివాసులు సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు జిల్లెల్ల మాజీ సర్పంచ్ జంగయ్య, సివిల్ సప్లై గోదాము హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. బాలయ్య సిఐటియు నాయకులు రాజు, నరేష్, మల్లేష్ కెవిపిఎస్ నాయకులు రాధాకృష్ణ, జగన్ , ప్రజానాట్య మండలి కళాకారుడు జగన్ తదితరులు పాల్గొన్నారు.



## విష్ణు మంచు బ్యానర్‌పై శివ బాలాజీ, మధుమిత నటించిన 'గోదారికే సోగ్గాన్నే' గీతం విడుదల



విష్ణు మంచు ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలోని అవా మ్యూజిక్ బ్యానర్‌పై రియల్ లైఫ్ కపుల్ శివ బాలాజీ, మధుమిత సంయుక్తంగా నటించిన జానపద గీతం 'గోదారికే సోగ్గాన్నే'. రెడ్ లారీ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ పాటను విడుదల చేశారు. ఈ గీతం విడుదల సందర్భంగా శనివారం నాడు శివ బాలాజీ, మధుమిత మీడియాతో ముచ్చటించారు. శివ బాలాజీ మాట్లాడుతూ... "ఈ పాటలో కంటెంట్ 8 నిమిషాలు ఉంటుంది. పాటలోనే కథ మొత్తం చెప్పాలి. ఈ కాన్సెప్ట్‌కి మ్యూజికల్ నేరేషన్ అని పేరు పెట్టాను. ముందుగా మేం నటిస్తామని అనుకోలేదు. ఈ కాన్సెప్ట్ నా వద్దకు వచ్చింది. ఆ తరువాత మధుమిత ప్రాజెక్ట్‌లోకి వచ్చింది. మేం ఇద్దరం సింగిల్ టేక్‌లో చేశాం. సెట్స్ మీద చాలా ఇంప్రొవైజ్ చేశాం. ఏ షాట్‌కి కూడా కష్టపడలేదు. ఈ పాటకు రెండు క్లైమాక్స్ ప్లాన్ చేశాం. పాట అద్భుతంగా వచ్చింది. అందరికీ నచ్చుతుంది" అని అన్నారు.మధుమిత మాట్లాడుతూ... "సోషల్ మీడియాలోని ఇన్ ఫ్లూయెన్సర్ టాలెంట్‌ను మరింతగా బయటకు తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ మ్యూజికల్ ఆల్బమ్స్‌ను స్టార్ట్ చేశారు. ఈ క్రమంలో నా వద్దకు ఈ పాట వచ్చింది. కాన్సెప్ట్ నాకు చెప్పినప్పుడు చాలా నచ్చింది. జంటగా మమ్మల్ని అందరూ ప్రేమిస్తుంటారు. మళ్లీ ఇన్నేళ్ల తరువాత ఇలా పాటతో జంటగా అందరి ముందుకు రాబోతున్నాం. ఇందులో మాట్లాడిన గోదారి యాస కూడా అద్భుతంగా అనిపిస్తుంది. అందరినీ ఆకట్టుకునేలా ఈ పాట ఉంటుంది" అని వివరించారు. అవా ఎంటర్టైన్మెంట్ సీఈఓ చిదంబరం మాట్లాడుతూ... "మంచు మోహన్ బాబు గారు, విష్ణు గారు యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేసే క్రమంలో అవా మ్యూజిక్‌ను ప్రారంభించారు. మున్ముందు మరింత కంటెంట్ మా నుంచి రాబోతోంది. మాకు ఇంతలా సపోర్ట్ చేసిన విష్ణు గారికి థాంక్స్. మా పాటలో నటించిన శివ బాలాజీ గారికి, మధుమిత గారికి థాంక్స్" అని వెల్లడించారు.

## ఆ సినిమా సమయంలో ఆ హీరోతో డేటింగ్ చేయొద్దని కండిషన్ పెట్టారు... – నిధి అగర్వాల్ షాకింగ్ కామెంట్స్!



బాలీవుడ్ డెబ్యూ మూవీ సమయంలో తనకు ఎదురైన వింత అనుభవాన్ని తెలిపిన హీరోయిన్‌టైగర్ ష్రాఫ్‌తో 'మున్నా మైకేల్' ద్వారా తెరంగేట్రం చేసిన నిధి అగర్వాల్ఆ సమయంలో తనతో మేకర్స్ 'నో డేటింగ్' అనే కండిషన్ పై సంతకం చేయించినట్లు వెల్లడియంగ్ బ్యూటీ నిధి అగర్వాల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో షాకింగ్ కామెంట్స్ చేశారు. తన బాలీవుడ్ డెబ్యూ 'మున్నా మైకేల్' అగ్రిమెంట్ సమయంలో తనకు ఎదురైన వింత షరతును ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. నిధి అగర్వాల్ మాట్లాడుతూ... "నా సినిమా కెరీర్ బాలీవుడ్ మూవీ 'మున్నా మైకేల్'తో ప్రారంభమైంది. ఈ చిత్రంలో టైగర్ ష్రాఫ్ పక్కన హీరోయిన్‌గా నటించాను. ఈ సినిమాకు నేను ఓకే చెప్పిన తర్వాత మేకర్స్ నాతో ఒక అగ్రిమెంట్‌పై సంతకం చేయించుకున్నారు. అందులో ప్రాజెక్టుకు సంబంధించి నేను పాటించాల్సిన కొన్ని నిబంధనలతో పాటు 'నో డేటింగ్' అనే కండిషన్ కూడా ఉంది. మూవీ చిత్రీకరణ దశలో ఉండగా.. నేను హీరోతో డేటింగ్ చేయకూడదనేది దాని అర్థం. అయితే, అప్పుడు నేను ఈ కండిషన్ గురించి పెద్దగా పట్టించుకోలేదు. కానీ, తర్వాత నాకు అసలు విషయం తెలిసి షాక్ అయ్యాను. సినిమా షూటింగ్ దశలో ఉండగా హీరోహీరోయిన్ ప్రేమలో పడితే మూవీపై దృష్టిపెట్టకుండా ఉంటారని వారు అలా నాతో సంతకం చేయించుకున్నారు. అది తెలిసిన తర్వాత ఇలాంటి షరతు కూడా పెడతారా? అని అనిపించింది" అంటూ నిధి చెప్పుకొచ్చారు. కాగా, ఈ బ్యూటీ ప్రస్తుతం తెలుగులో పవన్ కల్యాణ్, ప్రభాస్ సరసన నటిస్తున్న విషయం తెలిసిందే. పవన్‌తో 'హరిహర వీరమల్లు'లో జత కడితే, ప్రభాస్ పక్కన 'రాజాసాబ్'లో చేస్తున్నారు. ఇక పూరి జగన్నాథ్, రామ్ కాంబోలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' చిత్రంలో హీరోయిన్‌గా నటించడం ద్వారా నిధి అగర్వాల్‌కు మంచి క్రేజ్ వచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వరుసగా పెద్ద సినిమాల్లో అవకాశాలు దక్కాయి.



## హీరోయిన్లపై వివక్ష గురించి పూజా హెగ్డే సంచలన వ్యాఖ్యలు

హీరోయిన్లు వివక్షకు గురవుతున్నారన్న పూజా హెగ్డే తమ కారావాన్లు సెట్ కి దూరంగా ఉంటాయని వెల్లడి కొన్నిసార్లు పోస్టర్లలో హీరోయిన్ల పేరు కూడా ఉండదని విమర్శ సినీ పరిశ్రమలో హీరోల డామినేషన్ ఉంటుందనే సంగతి అందరికీ తెలిసిందే. కథ, హీరోయిన్ ఎవరుండాలి ఇలా అన్నీ కూడా హీరోలు చెప్పినట్టుగానే జరిగిపోతుంటాయి. ఇదే సమయంలో హీరోయిన్లపై వివక్ష ఉంటుందనే విషయం కూడా విదితమే. ఇదే అంశంపై ఇప్పటికే ఎంతో మంది స్టార్ హీరోయిన్లు విమర్శలు గుప్పించారు. తాజాగా బుట్టబొమ్మ పూజా హెగ్డే కూడా ఇదే అంశంపై స్పందించింది. హీరోయిన్లు వివక్షకు గురవుతున్నారని ఆమె సంచలన వ్యాఖ్యలు చేసింది.షూటింగ్ స్పాట్ లో హీరోల కారావాన్లు సెట్ కు దగ్గరగా ఉంటాయని... హీరోయిన్లవి మాత్రం ఎక్కడో దూరంగా ఉంటాయని పూజ చెప్పింది. తాము పొడవైన, బరువైన కాస్ట్యూమ్స్ ధరించి నడుచుకుంటూ రావాల్సి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేసింది. హీరోయిన్లు పలు రకాలుగా వివక్షకు గురవుతుంటారని చెప్పింది. కొన్నిసార్లు పోస్టర్లలో హీరోయిన్ల పేరు కూడా ఉండదని తెలిపింది. ఇన్నేళ్లుగా తాను ఇండస్ట్రీలో ఉన్నప్పటికీ... తనను తాను సెకండ్ గ్రేడ్ వ్యక్తిగానే భావిస్తానని చెప్పింది. సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం పూజా హెగ్డే బాలీవుడ్, కోలీవుడ్ సినిమాలలో నటిస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో అరడజను సినిమాలు ఉన్నాయి. వీటిలో రజనీకాంత్, విజయ్, సూర్య, షాహిద్ కపూర్ సినిమాలు కూడా ఉన్నాయి.

## ఇలాంటి సినిమా చూడలేదు 'డ్రాగన్' .. అందుకే అన్ని కోట్ల వసూళ్లు!

### తమిళంలో హిట్ కొట్టిన 'డ్రాగన్'

### 150 కోట్లకి పైగా వసూళ్లు రాబట్టిన మూవీ

### యూత్ కి కావలసినంత వినోదం

### వాళ్లకి అవసరమైన సందేశం

హీరో .. తెరపై ఏమైనా చేస్తాడు. ఆయన అల్లరి పనులు .. ఆకతాయి వేషాలను చూస్తూ ఎంజాయ్ చేయవలసిందే. ఒకవేళ అలా చేయలేకపోతే టిక్కెట్ డబ్బులు గిట్టుబాటు కానట్టే. అందువలన మంచి చేసినా .. చెడు చేసినా అది హీరోకి మాత్రమే సాధ్యమని భావించి ఆయనను ఫాలో అవుతూ వెళ్లవలసి ఉంటుంది. అలా కాకుండా హీరోను కూడా దార్లో పెట్టే ఒక పాత్ర తెరపైకి వస్తే చాలా థ్రిల్లింగ్ గా ఉంటుంది కదా అని కొన్నిసార్లు అనిపిస్తూ ఉంటుంది. అలా అనుకునేవాళ్లు 'డ్రాగన్' సినిమాను చూడొచ్చు. ఈ సినిమాలో హీరో ఇంజనీరింగ్ మధ్యలో ఆపేసి ఇంటికి వెళ్లిపోతాడు. ఎందుకంటే కాలేజ్ వాతావరణం .. కష్టపడి చదివితేనే పాస్ చేసే తీరు అతనికి నచ్చదు. పిల్లలకు అన్నిటికంటే అతి తేలికైన విషయం ఏమిటంటే పేరెంట్స్ ను మోసం చేయడం. ఈ విషయంలో వాళ్లకి ఎవరూ ట్రైనింగ్ ఇవ్వాల్సిన అవసరం లేదు. హీరో కూడా అలా పేరెంట్స్ ను మోసం చేసి, నకిలీ సర్టిఫికెట్లను సంపాదిస్తాడు. బాస్ ను నమ్మించి ప్రమోషన్లతో దూసుకెళుతూ ఉంటాడు. సాధారణంగా ఇక్కడే కథను ఆపేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. హీరో భలేగా సాధించాడే అనుకుంటూ ఆడియన్స్ ఇంటిదారి పడతారు. కానీ ఇక్కడే కథలో ప్రిన్సిపాల్ ఎంట్రీ ఇస్తాడు. 'చదువుకోని వాళ్లు రాంగ్ రూట్లో ఎదిగిపోతే, మరి కష్టపడి చదువుకున్న వాళ్ల పరిస్థితి ఏంటి బాబూ' అంటూ హీరోని మళ్లీ కాలేజ్ గేట్ వరకూ రప్పించే కథ .. ఆ తరువాత జరిగే సీన్స్ కొత్తగా ఉంటాయి. ఒక్కరిని సరిదిద్దకపోతే అది వందమందికి ఇచ్చే సందేశమవుతుందని భావించిన ప్రిన్సిపాల్ పాత్ర ఈ సినిమాకి హైలైట్. 150 కోట్లకి పైగా వసూళ్లను ఈ సినిమా ఎలా సాధించిందనేది తెలియాలంటే, 'నెట్ ఫ్లిక్స్'లో అందుబాటులో ఉన్న ఈ సినిమాను ఒకసారి చూడాల్సిందే.




Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written